క్లుప్తంగా

ఎంబీబీఎస్ విద్యార్థికి తోడ్పాటు



విద్యార్థికి ఆర్థికసాయం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి: పేద విద్యార్థుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని లక్నాపూర్ గ్రామానికి చెందిన సుంకరి శ్రీలక్ష్మి ఎంబీబీఎస్ సీటు సాధించడంతో ట్యూషన్ ఫీజు నిమిత్తం రూ.50వేలు కొప్పుల హరీశ్వర్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా గురువారం అందజేశారు. అనంతరం మహేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. ట్రస్ట్ ఆధ్వర్యంలో నియోజవర్గంలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. పేద విద్యార్థి ఎంబీబీఎస్ సీటు సాధించడం ఎంతో సంతోషించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్‌కుమార్, నాయకులు ప్రవీణ్‌రెడ్డి, సురేందర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ ఈటలకు శుభాకాంక్షలు



ఈటల రాజేందర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న నరేందర్‌రెడ్డి

బంట్వారం: మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా గురువారం బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.నరేందర్‌రెడ్డి నగరంలో ఆయన్ని కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈటలను కలిసిన వారిలో కోట్‌పల్లి మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

విద్యకు ప్రాధాన్యం ఇవ్వలేదు

ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజుకుమార్‌గౌడ్



మాట్లాడుతున్న రాజుకుమార్‌గౌడ్

కొడంగల్ రూరల్: విద్యారంగానికి బడ్జెట్‌లో రూ.23,108 కోట్ల మాత్రమే కేటాయించారని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజుకుమార్‌గౌడ్ అన్నారు. గతేడాదితో పోల్చితే 0.26శాతం మాత్రమే పెంచారని ఆరోపించారు. గురువారం పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానంలో భాగంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. గురుకులాల పాఠశాలలకు భవనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, విద్యా ప్రమాణాల విషయంలో మౌలిక వసతులు కల్పించాలని, విశ్వవిద్యాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆకాష్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



ఆవిష్కరిస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

అనంతగిరి: తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం వికారాబాద్ జిల్లా ఆధ్వర్యంలో ప్రచురించిన డైరీ, క్యాలెండర్‌లను గురువారం వికారాబాద్‌లోని క్యాంపు కార్యాలయంలో అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్షుడు శివకుమార్, కార్యదర్శి అజ్మత్, తెలంగాణ పంచాయతీ కార్యదర్శుల సెంట్రల్ ఫోరం జిల్లా అధ్యక్షుడు మధుకర్‌రెడ్డి, కార్యదర్శి రాం విహార్, సభ్యులు మల్లేశ్‌గౌడ్, రమేష్, వేమారెడ్డి, కృష్ణయ్య, విశ్వతేజ, మారుతి, కార్తీక్, లవరెడ్డి, శివసాయి, రాఘవ, శ్రీనివాస్, మహేందర్‌రెడ్డి, రవికుమార్, బాల్‌రాజు, కిషన్‌రెడ్డి, రాఘవేందర్, ఆరిఫ్‌ఖాన్, సుమలతా, మమత తదితరులు పాల్గొన్నారు.

ట్యాంకులకు నల్లాల బిగింపు

మొయినాబాద్‌రూరల్: మున్సిపాలిటీలోని అజీజ్‌నగర్ ఎస్సీ కాలనీలో వాటర్ ట్యాంకుకు సిబ్బంది గురువారం ఆన్, ఆఫ్ నల్లాలు బిగించారు. అజీజ్‌నగర్ ఎస్సీ కాలనీలో వాటర్ ట్యాంకుకు ఆన్, ఆఫ్ నల్లాలు లేక నీరు వృథాగా పోతోందనే సమస్యపై మంగళవారం సాక్షి దినపత్రికలో ప్రచురితమైన తాగునీరు వృథా అనే కథనానికి అధికారులు స్పందించారు. ట్యాంకుకు ఆన్, ఆఫ్ నల్లాలతో పాటు గేట్ వాల్స్‌ను బిగించారు. దీంతో చుట్టు పక్కల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా ట్యాంకు వద్ద ఉన్న చెత్తను తొలగించడంపై స్థానికులు సాక్షి పత్రికకు కృతజ్ఞతలు తెలిపారు.

‘పది’కి సకలం సిద్ధం



తాండూరు టౌన్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల హైస్కూల్(తె.మీ) పరీక్ష కేంద్రం

విద్యార్థి దశలో కీలకమైన పదో తరగతి వార్షిక పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు ఆయా కేంద్రాల్లో పరీక్ష రాయనున్నారు. ఇందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు.

- ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు
- కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

తాండూరు టౌన్: పదో తరగతి పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. వచ్చే నెల 2వ తేదీ వరకు జనరల్ సబ్జెక్టుల్లో పరీక్షలు జరగనుండగా, మరో రెండు రోజుల పాటు ఒకేషనల్ పరీక్షలు కొనసాగుతాయి. తాండూరు పట్టణ పరిధిలో మొత్తం 11 పరీక్ష కేంద్రాల్లో 2,384 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పట్టణంలోని ప్రభుత్వ నంబర్ వన్, జీజేసీ(తె.మీ), ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల(ఉ.మీ), గంగోత్రి, న్యూనలంద, బ్రంట్‌లైన్, సెయింట్ మార్క్స్, సెయింట్ మేరీస్, శ్రీసరస్వతీ శిశుమందిర్, వీవీహెచ్ఎస్, శివసాగర్ పాఠశాలలను పరీక్ష కేంద్రాలుగా కేటాయించారు. ఉదయం 9.30 గంటల నుంచి 12.30 గంటల వరకు పరీక్ష రాయనున్నారు. ఈసారి 9.35 గంటల లోపు విద్యార్థులను పరీక్ష హాల్‌లోకి అనుమతించనున్నారు. ఆ తర్వాత అనుమతి నిరాకరించనున్నారు. ప్రతి కేంద్రంలో సీఎస్, డీఓలు ఒక్కొక్కరి చొప్పున మొత్తం 11 పరీక్ష కేంద్రాల్లో 22 మందిని, 11 మంది సిట్టింగ్ స్క్వాడ్స్, అలాగే ఒక్కో కేంద్రంలో 10 మంది చొప్పున 110 మంది ఇన్విజిలేటర్లు విధులు నిర్వర్తించనున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి మాస్ కాపీయింగ్ జరుగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

పరీక్షలకు సర్వం సిద్ధం

బంట్వారం: పదో తరగతి పరీక్షలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. బంట్వారం మండలంలో 201, కోట్‌పల్లి మండలంలో 187 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇందుకు సంబంధించి పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలతో పాటు విద్యార్థులకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఎంఈఓలు చంద్రప్ప, వెంకటేశ్వర్‌రావు తెలిపారు.

292 మంది విద్యార్థులు

ధారూరు: పదో తరగతి పరీక్షలకు 9 ఉన్నత పాఠశాలల నుంచి 292 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 151 మంది, కేరెళ్లి ఉన్నత పాఠశాలలో 141 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని చెప్పారు.

కాపీయింగ్‌కు ఆస్కారం లేదు



పదో తరగతి పరీక్షలు చాలా పకడ్బందీగా కొనసాగుతాయి. ఎలాంటి మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేదు. పరీక్ష కేంద్రాల వద్ద ఇతరులు ఇబ్బందులు కలుగచేసినా చట్టప్రకారం శిక్షార్హులు. 11 పరీక్ష కేంద్రాల్లో తగినంత మంది సిబ్బందిని ఏర్పాటు చేశాం. విద్యార్థులు పరీక్షలు ప్రశాంతంగా రాసేలా అన్ని ఏర్పాట్లు చేశాం.

– వెంకటయ్యగౌడ్, ఎంఈఓ, తాండూరు

452 మంది విద్యార్థులు

దోమ: పదో తరగతి విద్యార్థులు పకడ్బందీగా పరీక్షలు రాసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశామని ఎంపీడీఓ గ్యామా, ఎంఈఓ వెంకట్ తెలిపారు. మండలంలో మొత్తం 452 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు చెప్పారు. దోమ జెడ్పీ, దాదాపూర్ జెడ్పీ పాఠశాలల్లో కేంద్రాలుగా కేటాయించారు.

డీఎస్పీ పరిశీలన

తాండూరు రూరల్: తాండూరు మండలంలో కరన్‌కోట్, మల్కాపూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి పరిశీలించారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఆయన వెంట ఎస్ఐ విఠల్‌రెడ్డి ఉన్నారు.



తాండూరు రూరల్: కరన్‌కోట్‌లో పరీక్ష కేంద్రాన్ని డీఎస్పీ బాలకృష్ణారెడ్డి

దౌల్తాబాద్‌లో రెండు కేంద్రాలు

దౌల్తాబాద్: పదో తరగతి పరీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయని ఎంఈఓ వెంకట్‌స్వామి తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను తహసీల్దారు గాయత్రితో కలిసి ఆయన గురువారం పరిశీలించారు. మండలంలోని 8 ప్రభుత్వ పాఠశాలల నుంచి 330 మంది విద్యార్థులు పరీక్షల్లో పాల్గొంటారని తెలిపారు. స్థానిక ప్రాథమిక పాఠశాల, జెడ్పీ ఉన్నత పాఠశాలలో రెండు కేంద్రాలు ఏర్పాటు చేశారు.



దౌల్తాబాద్: పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ, తహసీల్దారు

యాలాలలో నాలుగు కేంద్రాలు

యాలాల: పదో తరగతి వార్షిక పరీక్షలకు యాలాల మండలంలో నాలుగు కేంద్రాలను అధికారులు కేటాయించారు. మొత్తం 691 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు ఎంఈఓ రమేశ్ తెలిపారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో 199, అగ్గనూరు ఉన్నత పాఠశాలలో 200, గౌతమి పాఠశాలలో 150, ప్రతిభ పాఠశాలలో 142 మంది విద్యార్థులను కేటాయించినట్లు ఆయన తెలిపారు.

సీసీ రోడ్ల ప్రారంభోత్సవం

బొంరాస్‌పేట: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేపట్టిన ప్రజాపాలనలో వాడలన్నీ అభివృద్ధి చెందుతున్నాయని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ శేరి రాజేశ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని రేగడిమైలారంలో సీఆర్ఆర్ నిధులు రూ.20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. ఈ మేరకు ఆయన కాంగ్రెస్‌పార్టీ నేతలు, ఎంపీటీసీ రవినాయక్‌లతో కలిసి గ్రామంలో పర్యటించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రవినాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాంచంద్రారెడ్డి, నాయకులు దేశ్యానాయక్, చంద్రప్ప, గుండప్ప పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో..

యాలాల: ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ప్రత్యేక చొరవతో గ్రామాభివృద్ధికి అవకాశం ఏర్పడిందని దేవనూరు గ్రామ కాంగ్రెస్ సీనియర్ నేత ఖాసీం అన్నారు. గురువారం రూ.20 లక్షల ఈజీఎస్ నిధులతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో నేతలు హన్మ్యానాయక్, శ్రీనివాస్, చాంద్‌పాషా, శ్రీశైలం, కేఎస్ఎస్, నర్సింహులు, డి. శ్రీనివాస్, చెన్నప్ప తదితరులు ఉన్నారు.



బొంరాస్‌పేట: రోడ్డు పనులు ప్రారంభిస్తున్న రాజేశ్‌రెడ్డి

కొనసాగుతున్న సామాజిక తనిఖీ

కొడంగల్ రూరల్: ఉపాధి హామీ పనులపై మండలంలోని గ్రామాల్లో నిర్వహించిన సామాజిక తనిఖీ బృందం సభ్యులు వివరాలను గురువారం ప్రజావేదికలో చదివి వినిపించారు. మొత్తం 26 గ్రామ పంచాయతీలకు సంబంధించి 2023 ఏప్రిల్ నుంచి 2024 మార్చి చివరి వరకు రూ.7,33,34,465 నిధులకు సంబంధించి ఉపాధిహామీ పనులు నిర్వహించారు. ప్రజావేదికలో ఆయా గ్రామాల వారీగా సామాజిక తనిఖీ బృందం సభ్యులు చేపట్టిన వివరాలను వివరించారు. రాత్రి 8గంటల వరకు 20 గ్రామాల నివేదికలు పూర్తయ్యాయి. మిగిలిన ఆరు గ్రామాల నివేదికలు పూర్తయ్యాక శుక్రవారం సామాజిక తనిఖీలో వెలువడిన వివరాలను తెలియజేస్తామని అధికారులు తెలిపారు. ఇందులో విజిలెన్స్ అధికారి భార్గవి, ఏపీడీ సరళ, ఎంపీడీఓ ఉషశ్రీ, ఏపీఓ రాములు, పంచాయతీ కార్యదర్శులు, ఎస్ఆర్‌పీలు పాల్గొన్నారు.



ప్రజావేదికలో అధికారులు

‘పది’ కేంద్రాల వద్ద పటిష్ట నిఘా

తాండూరు రూరల్: పదో తరగతి పరీక్షల నేపథ్యంలో పెద్దేముల్ మండల కేంద్రంలో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెద్దేముల్ మండలంలో 532 విద్యార్థులు పరీక్ష రాయనున్నారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఇంటర్నెట్, జిరాక్స్ సెంటర్లు, స్టేషనరీ దుకాణాలు మూసి ఉంచాలన్నారు. గుంపులు గుంపులుగా ఉండోద్దని హెచ్చరించారు. పరీక్ష కేంద్రాంలోని సెల్‌ఫోన్ అనుమతి లేదన్నారు.

జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలి

యాలాల: పదో తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ షాపులు మూసివేయాలని యాలాల ఎస్ఐ గిరి సూచించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇప్పటికే ఆయా కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ నిర్వాహకులకు ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. యాలాల మండలంలో బాలుర ఉన్నత పాఠశాల, అగ్గనూరు, గౌతమి, ప్రతిభ పాఠశాలల్లో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితుల్లో సెల్‌ఫోన్‌లు అనుమతించబోమని తెలిపారు.



గిరి, యాలాల ఎస్ఐ

24 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆలయ ధర్మకర్తలతో భక్తులు

కొడంగల్ రూరల్: పట్టణంలో పేదల తిరుపతిగా పేరొందిన శ్రీమహాలక్ష్మి వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయాలని ఆలయ ధర్మకర్త నందారం శ్రీనివాస్ గుప్తా కోరారు. గురువారం ఆలయంలో భక్తులతో సమావేశం నిర్వహించారు. ఈ నెల 24వ తేదీ నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లను సంసిద్ధం చేశామని తెలిపారు. ఏప్రిల్ 2వ తేదీన బండలాగుడు పోటీల్లో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో నందారం రత్నం, రాంరెడ్డి పటేల్, గోపాల్, సూరారం రాకేష్, నర్సింహారెడ్డి, శ్యామ్‌సుందర్, శ్రీనివాస్, చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

పరిగి: విద్యార్థులు చిన్ననాటి నుంచే కష్టపడేతత్వాన్ని అలవర్చుకోవాలని కాంప్లెక్స్ హెచ్‌ఎం అనంతరావు సూచించారు. మండల పరిధిలోని గడిసింగాపూర్ ప్రాథమిక పాఠశాలలో కాంప్లెక్స్‌లోని అన్ని పాఠశాలల శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్విజ్‌పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్విజ్ పోటీలతో విద్యార్థుల సామర్థ్యాలు బయటకు వస్తాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సిద్దులూర్ జెడ్పీహెచ్ఎస్‌లో..

అనంతగిరి: వికారాబాద్ మండలంలోని సిద్దులూర్ జెడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో కాంప్లెక్స్ పరిధిలోని 7 పాఠశాలలకు శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కామరెడ్డిగూడ స్కూల్ మొదటి స్థానంలో నిలిచింది. బహుమతులు అందజేశారు. స్కూల్ ప్రిన్సిపల్ క్రిష్టారెడ్డి, ఫౌండేషన్ జిల్లా ఇన్‌చార్జి నాగరాజు, ప్రతినిధులు నవీన్‌కుమార్, మల్లేశ్ పాల్గొన్నారు.



పరిగి: బహుమతులు అందజేస్తున్న ప్రతినిధులు

నేడు ధారూరులో తైబజార్ వేలం

ధారూరు: వారాంతపు సంతలో కూరగాయల విక్రేతల నుంచి నిర్ణీత రుసుము వసూలు చేసుకునేందుకు శుక్రవారం తైబజార్ వేలం నిర్వహిస్తున్నట్లు గ్రామ కార్యదర్శి అంజ్యానాయక్ తెలిపారు. అలాగే గ్రామ పంచాయతీకి సంబంధించిన దుకాణాలకు కూడా నెలవారీ అద్దె వసూలు కోసం వేలం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉదయం 10 గంటల నుంచి వేలం ప్రారంభమౌతుందన్నారు. తైబజార్ వేలంలో పాల్గొనే వారు రూ.10 వేలు ముందుగా చెల్లించాలని, గ్రామ పంచాయతీలో బకాయిలు ఉన్న వారు అనర్హులని స్పష్టం చేశారు.

కాంగ్రెస్‌తోనే బీసీలకు న్యాయం

కుల్కచర్ల: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని పార్టీ కుల్కచర్ల మండల మాజీ అధ్యక్షుడు పెంటమీది వెంకటయ్య అన్నారు. గురువారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ... బీసీలకు పెద్దపీట వేస్తామని అనేక పార్టీలు మాటలు చెప్పున్నా, వాస్తవంగా మేలు చేసింది హస్తం పార్టీయే అన్నారు. చట్టభద్రత కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లును ఆమోదించడం హర్షణీయమన్నారు. పరిగి నియోజకవర్గంలో సైతం ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి నాయకత్వంలో బీసీ ప్రజల సంక్షేమానికి మరిన్ని కార్యక్రమాలు తీసుకు వస్తారన్నారు. కార్యక్రమంలో అమృతయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత చరిత్రాత్మకం

యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అనిల్‌కుమార్

బషీరాబాద్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ అసెంబ్లీలో చట్టబద్ధత కల్పించడం చరిత్రలో నిలిచిపోతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి అనిల్‌కుమార్ అన్నారు. దీని కోసం సాహసం చేసి బీసీల తరఫున అండగా నిలబడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీసీ సామాజిక వర్గం రుణపడి ఉంటుందని గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. దేశంలోని ఏ రాష్ట్రం కూడా బీసీలకు ఇంత పెద్దమొత్తంలో రిజర్వేషన్‌లు ఇవ్వలేవని అన్నారు. దీని ద్వారా బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయాలలో భాగస్వామ్యం పెరుగుతుందని చెప్పారు.

బిల్లుల ఆమోదం.. విరిసిన అభిమానం



అనంతగిరి: క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



తాండూరు రూరల్: గౌతాపూర్‌లో సంబురాలు



పరిగి: సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న నేతలు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు అసెంబ్లీలో ఆమోదం పొందిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబురాలు నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి సంబురాలు జరుపుకొన్నారు.

అనంతగిరి: ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం చేసిన సందర్భంగా గురువారం వికారాబాద్ పట్టణంలోని ఎన్‌టీఆర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, స్పీకర్ ప్రసాద్‌కుమార్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సీఎం సాహసోపేత నిర్ణయం

తాండూరు రూరల్: బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదించడంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సాహసోపేత నిర్ణయం తీసుకున్నారని టీపీసీసీ మైనార్టీ సెల్ రాష్ట్ర కన్వీనర్ రియాజ్ అన్నారు. గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.

గౌతపూర్‌లో..

బీసీలకు 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఆమోదం తెలపడంతో తాండూరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గౌతపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.

కాంగ్రెస్‌తోనే రైతులకు మేలు

పరిగి: కాంగ్రెస్ ప్రభుత్వంలోనే రైతులకు మేలు జరుగుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ పరశురాంరెడ్డి అన్నారు. బడ్జెట్‌లో కేపీ లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించడంతో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరవతోనే లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణానికి పునాదులు పడ్డాయన్నారు.

దౌల్తాబాద్‌లో..

దౌల్తాబాద్: బీసీలకు రిజర్వేషన్లు, ఎస్సీల వర్గీకరణ రిజర్వేషన్ బిల్లులకు అంసెబ్లీలో ఆమోదం తెలిపినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సీఎం రేవంత్ రెడ్డికి, నియోజకవర్గ ఇన్‌ఛార్జి తిరుపతిరెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

Andhra Pradesh State Financial Corporation

(Incorporated under the State Financial Corporation Act. LXIII of 1951)
MAHABOOBNAGAR BRANCH Vijayavandana Towers,
Opp: Maruthi Showroom, Mettugadda, Mahaboobnagar 509 002
Phone: 9949358509 Email-apsfc.mbnr@gmail.com

PUBLIC NOTICE

This is to inform to the Public at large that our Corporation has sanction a Term Loan of Addl.Term Loan of Rs.230.00 to M/s. Giridhar Constructions., covered by in Sy.Nos. 1061/1, 1062 & 1063, situated at Yennepally (V), Vikarabad Municipality & Mandal, Vikarabad District, for Construction of Residential Houses /Villas on own land Sy.Nos. 1061/1, 1062 & 1063. "Nirvana" DTCP approved layout. Yennepally (V), Vikarabad Municipality & Mandal, Vikarabad District under "General Loan Scheme". The following properties are propose to offer as Primary/Collateral Security for the above Term Loan:

PRIMARY SECURITY PROPERTY:

Item No.1: All that the open plot bearing No. 7 (Northern Part), 6 (Southern Part) in Sy No. 1061/1, 1062 and 1063, admeasuring 164.5 Sq Yards, situated at "NIRVANA" Yennempally Village, Vikarabad Municipality & Mandal, Vikarabad District SRO Vikarabad.

Item No.2: All that the open plot bearing No. 2 (Northern Part), 3 (Southern Part) in Sy No. 1061/1, 1062 and 1063, admeasuring 164.5 Sq Yards, situated at "NIRVANA" Yennempally Village, Vikarabad Municipality & Mandal, Vikarabad District SRO Vikarabad

Item No.3: All that the open plot bearing No. 3 (Northern Part), 4 (Southern Part) in Sy No. 1061/1, 1062 and 1063, admeasuring 164.5 Sq Yards, situated at "NIRVANA" Yennempally Village, Vikarabad Municipality & Mandal, Vikarabad District SRO Vikarabad

Item No.4: All that the open plot bearing No. 7 (Southern Part) in Sy No. 1061/1, 1062 and 1063, admeasuring 164.5 Sq Yards, situated at "NIRVANA" Yennempally Village, Vikarabad Municipality & Mandal, Vikarabad District SRO Vikarabad

Item No.5: All that the open plot bearing No. 2 (Southern Part) in Sy No. 1061/1, 1062 and 1063, admeasuring 164.5 Sq Yards, situated at "NIRVANA" Yennempally Village, Vikarabad Municipality & Mandal, Vikarabad District SRO Vikarabad

Item No.6: All that the open plot bearing No. 8 (Northern Part), 9 (Southern Part) in Sy No. 1061/1, 1062 and 1063, admeasuring 164.5 Sq Yards, situated at "NIRVANA" Yennempally Village, Vikarabad Municipality & Mandal, Vikarabad District SRO Vikarabad

Item No.7: All that the open plot bearing No. 4 (Northern Part) in Sy No. 1061/1, 1062 and 1063, admeasuring 164.5 Sq Yards, situated at "NIRVANA" Yennempally Village, Vikarabad Municipality & Mandal, Vikarabad District SRO Vikarabad.

Collateral Security properties:

Item No.1: An open plot bearing No. 30, in Sy No. 1061/1, 1062 and 1063, admeasuring 240.00 Sq Yards, or 200.66 Sq Mtrs., as per confirmed Layout vide No.G/TPO/LAOUT/233/2016-2017 on dt: 25.01.2017, and Municipality Council Resolution No. 325/2017-18 on 12.01.2018, situated at "NIRVANA" Yennempally Village, Vikarabad Municipality & Mandal, Vikarabad District SRO Vikarabad.

Item No.2: An open plot bearing No. 25, in Sy No. 1061/1, 1062 and 1063, admeasuring 240.00 Sq Yards, or 200.66 Sq Mtrs., as per confirmed Layout vide No.G/TPO/LAOUT/233/2016-2017 on dt: 25.01.2017, and Municipality Council Resolution No. 325/2017-18 on 12.01.2018, situated at "NIRVANA" Yennempally Village, Vikarabad Municipality & Mandal, Vikarabad District SRO Vikarabad.

Item No.3: An open plot bearing No. 109, in Sy No. 1061/1, 1062 and 1063, admeasuring 240.00 Sq Yards, or 200.66 Sq Mtrs., as per confirmed Layout vide No.G/TPO/LAOUT/233/2016-2017 on dt: 25.01.2017, and Municipality Council Resolution No. 325/2017-18 on 12.01.2018, situated at "NIRVANA" Yennempally Village, Vikarabad Municipality & Mandal, Vikarabad District SRO Vikarabad

Item No.4: An open plot bearing No. 31, in Sy No. 1061/1, 1062 and 1063, admeasuring 240.00 Sq Yards, or 200.66 Sq Mtrs., as per confirmed Layout vide No.G/TPO/LAOUT/233/2016-2017 on dt: 25.01.2017, and Municipality Council Resolution No. 325/2017-18 on 12.01.2018, situated at "NIRVANA" Yennempally Village, Vikarabad Municipality & Mandal, Vikarabad District SRO Vikarabad

Item No.5: An open plot bearing No. 102, in Sy No. 1061/1, 1062 and 1063, admeasuring 240.00 Sq Yards, or 200.66 Sq Mtrs., as per confirmed Layout vide No.G/TPO/LAOUT/233/2016-2017 on dt: 25.01.2017, and Municipality Council Resolution No. 325/2017-18 on 12.01.2018, situated at "NIRVANA" Yennempally Village, Vikarabad Municipality & Mandal, Vikarabad District SRO Vikarabad.

Item No.6: An open plot bearing No. 18, in Sy No. 1061/1, 1062 and 1063, admeasuring 240.00 Sq Yards, or 200.66 Sq Mtrs., as per confirmed Layout vide No.G/TPO/LAOUT/233/2016-2017 on dt: 25.01.2017, and Municipality Council Resolution No. 325/2017-18 on 12.01.2018, situated at "NIRVANA" Yennempally Village, Vikarabad Municipality & Mandal, Vikarabad District SRO Vikarabad

Item No.7: An open plot bearing No. 32 in Sy No. 1061/1, 1062 and 1063, admeasuring 240.00 Sq Yards, or 200.66 Sq Mtrs., as per confirmed Layout vide No.G/TPO/LAOUT/233/2016-2017 on dt: 25.01.2017, and Municipality Council Resolution No. 325/2017-18 on 12.01.2018, situated at "NIRVANA" Yennempally Village, Vikarabad Municipality & Mandal, Vikarabad District SRO Vikarabad.

The firm is offering the said properties towards the Primary/Collateral Security to Andhra Pradesh State Financial Corporation for the loan to be sanction to M/s. Giridhari Constructions., covered by in Sy.Nos. 1061/1, 1062 & 1063, situated at Yennepally (V), Vikarabad Municipality & Mandal, Vikarabad District, and the firm has deposited the Original title deeds along with link documents to the Corporation and is creating Equitable Mortgage in favour of Andhra Pradesh State Financial Corporation by way of Memorandum of Deposit of title deeds.

Therefore, the general public are hereby informed not to enter into any contract or any sort of agreement with the above individual in respect of above properties. If any person/ Financial Institution/Bank have any objections of whatsoever for the proposed equitable mortgage, please inform the Undersigned in writing with documentary proof in support of your contentions within One Week from today, otherwise Corporation will proceed with equitable mortgage of the properties and thereafter no objection shall be entertained in whatsoever manner after the above stipulated time.

Sd/-
SENIOR BRANCH Manager
A.P. State Financial Corporation
Vijayavandana Towers,
Opp: Maruthi Showroom, Mettugadda,
Mahaboobnagar 509 002
Cell No. 9949358509

Date: 20.03.2025
Place: Mahaboobnagar

సాక్షి

మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.

వెంకటరమణ-9912220528
Md. జకీర్-9573005622